



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శుక్రవారం | 8 ఆగష్టు 2025








# ఒంటిమిట్టలో కూటమి ప్రచార హోరు

- మండలాన్ని చుట్టేస్తున్న టిడిపి నాయకులు
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- ఆరు గ్రూపులుగా ప్రచారం,,,
- పక్కా వ్యూహంతో ముందుకు,,
- ప్రతి ఓటర్‌ని కలవాలన్నదే ధ్యేయం
- ప్రతి ఓటర్ నీ టిడిపి వైపు ఓటు వేసేలా చేయడమే లక్ష్యం

## తమ్ముళ్లలో హుషారు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:

నిన్న మొన్నటి వరకు ప్రచారంలో వెనుకబడి ఉన్న కూటమి నాయకులు గురువారం ఒక్కసారిగా తన ప్రచార హోరు ను పెంచడంతో తెలుగు తమ్ముళ్ల లో హుషారు వచ్చింది. ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నిక సందర్భంగా ఆలస్యంగా ప్రచారం ప్రారంభించిన ఓటమి నాయకులు ఎప్పుడు వచ్చాం అన్నది కాదు బుల్లెట్ దిగిందా లేదా అనేలా పక్కా వ్యూహంతో తమ ప్రచార హోరును కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా గురువారం గ్రూపులుగా విడిపోయి మండలం మొత్తంను చుట్టేసేలా ప్రచారం చేసిన కూటమి నాయకుల పకడ్బందీ ప్రచార వ్యూహానికి ప్రజలు కూడా ఆశ్చర్యపోతున్నారు. టిడిపి, జనసేన, బిజెపికి సంబంధించిన నాయకులు వివిధ ప్రాంతాలలో పర్యటించడం, ప్రభుత్వం అందించిన పథకాలను తెలియజేస్తూ, కూటమి అభ్యర్థికి ఓటు వేస్తే ఒంటిమిట్ట మండలానికి ప్రజలకు కలిగే మేలును వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు. అలాగే వైసిపి పార్టీకి ఓటు వేస్తే జరిగే నష్టాన్ని కూడా ప్రజలకు తెలియజేస్తున్నారు. ఒంటిమిట్ట మండలంలోని చాలా గ్రామాలలో కూటమి నాయకులు

మిగతా 2లో









# ఇరగం రెడ్డి ఇరుక్కోవడం ఖాయం

-వైసీపీకి ఓటు వేస్తే మురికిపోవడం ఖాయం -టిడిపి అభ్యర్థికి ఓటు వేస్తే అందుబాటులో ఉంటారు,,

-వైసిపి అభ్యర్థికి ఓటు వేస్తే మీ ఆస్తులు దోచుకు తింటారు,,

-అభివృద్ధి కావాలో అరాచకం కావాలో ఒంటిమిట్ట ప్రజల నిర్ణయం

- సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి మీ ముద్దుబిడ్డని గెలిపించుకోండి

-రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి ,రాయలసీమ జోన్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి,

రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి, శాప్ చైర్మన్ రవి నాయుడు, ఖాదీ చైర్మన్ కేకే చౌదరి,

2లో



# యూజీసీకి "అన్నమాచార్య" షాక్!

## - అసమగ్ర నివేదిక చూసి అవాక్కయిన అధికారులు

"అన్నమాచార్య" పేరిట తాళ్లపాక గ్రామానికే కాకుండా ఎందరెందరికో షాక్ ఇస్తూ వస్తున్న అదే ప్రాంతానికి చెందిన రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగి తాజాగా ఛాన్సలర్ హోదాలో యూజీసీ(యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్) అధికారులకు కూడా షాక్ ఇచ్చారు. పాతికేళ్లు పైగా విద్యాసంస్థలు నడిపిన అనుభవం ఉన్నవారు గుర్తింపు ప్రతిపాదనలే సక్రమంగా పంపలేకపోవడంపై వారు విస్మయం వ్యక్తం చేసినట్టు సమాచారం.

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:

గత ప్రభుత్వం వద్ద తమ పరపతి ఉపయోగించి 2024 ఫిబ్రవరిలో అసాధారణ రీతిలో యూనివర్సిటీగా రూపాంతరం చెందిన రాజంపేట ఏఐటీఎస్(అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్) ఇప్పుడు యూజీసీ గుర్తింపు పొందే పనిలో ఉంది. అందులో

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
శుక్రవారం
8 ఆగష్టు 2025

# ఇరగం రెడ్డి ఇరుక్కోవడం ఖాయం



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి చేసిన అవినీతి అక్రమాలకు కేసులలో ఇరుక్కోవడం ఖాయమని, వైసీపీకి ఓటు వేస్తే మురిగిపోవడం కూడా ఖాయమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జోన్ ఫోర్ ఇంచార్జ్ దీపక్ రెడ్డి, పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మహన్ రాజు, కార్పొరేషన్ చైర్మన్ రవి నాయుడు, కే కే చౌదరి తెలియజేశారు. గురువారం ఒంటిమిట్ట జడ్పిటిసి టిడిపి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి తో కలిసి వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి దోచుకోవడం, దాచుకోవడంలో సిద్ధహస్తుడని, ఆయన కేసుల్లో ఇరుక్కోవడం ఖాయమని, అలాగే ప్రతిపక్షంలో ఉన్న వైసీపీకి ఓటు వేయడం మురిగిపోవడమేనని వారు తెలియజేశారు. ఒంటిమిట్ట జడ్పిటిసిగా మీకు సేవ చేసేవారు కావాలా లేక దోపిడీదారులు భూ కబ్జాదారులు కావాలో ఒంటిమిట్ట మండల ప్రజలు తెలుసుకోవాలని, ఇప్పటికే కోట్ల రూపాయల అవినీతితో అవినీతి తిమింగలం గా మారిన వైసీపీ అభ్యర్థి కి ఓటు వేయడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని, మరింత దోచుకోవడం తప్ప మండల ప్రజలకు మేలు జరగదని, అదే టిడిపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేసే అవకాశం ఉంటుందని, అలాగే ప్రభుత్వం తరఫున ఒంటిమిట్ట మండలానికి పెద్దఎత్తున నిధులువచ్చే అవకాశం ఉందని తెలియజ ేశారు. ఒంటిమిట్టని ఆంధ్ర భద్రాద్రిగా నిర్ణయించింది, సోమశిల బ్యాక్ వాటర్ ఒంటిమిట్ట చెరువుకి శ్రీరామ ఎత్తిపోతల ద్వారా రైతాంగానికి త్రాగునీరు నింపింది, ఒంటిమిట్ట అభివృద్ధికి పాటుపడింది చంద్రబాబు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ అని, కావున ఒంటిమిట్టకు అన్ని విధాల అండగా ఉండి అభివృద్ధికి తోడ్పడే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అబ్జర్వర్ చిట్టిబాబు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వాహిద్ హుస్సేన్, రాజంపేట జనసేన నాయకులు శ్రీనివాసరాజు, రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్, ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి, కూటమి ప్రభుత్వ ముఖ్య టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## యూజీసీకి "అన్నమాచార్య" షాక్!

**(మొదటి పేజీ తరువాయి)**భాగంగా అది యూజీసీకి సమర్పించిన అధికారిక నివేదిక తప్పుల తడకగాను, అసమగ్రంగానూ ఉందని, ఈ స్థాయిలో లోపాలు చూసి యూజీసీ అధికారులు షాక్ తిన్నారని తెలిసింది. భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు, ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు, మరియు భవనాలకు సంబంధించిన కీలక పత్రాలు లేవని, ఇది యూజీసీ నిబంధనల ఉల్లంఘన అని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. యూజీసీ నిబంధనల ప్రకారం ఏ ప్రైవేటు యూనివర్సిటీ అయినా గుర్తింపు పొందాలంటే తమ ఆస్తులు, మౌలిక సదుపాయాలు, మరియు నిర్వహణ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి. ఇందులో భాగంగా భూమి యాజమాన్య పత్రాలు, భవనాలకు సంబంధించిన అనుమతులు తప్పనిసరి. ఇలాంటి డాక్యుమెంట్లను సమర్పించడంలో యూనివర్సిటీ విఫలమైందని ఆరోపణలు వస్తున్నాయి. ఇది యూజీసీ చట్టం – 1956లోని నిబంధనలకు, యూజీసీ రెగ్యులేషన్స్ – 2003కు విరుద్ధమని నిపుణులు చెబుతున్నారు. ఈ ఉల్లంఘనలు యూనివర్సిటీ భవిష్యత్తుకు ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.

**చట్టపరమైన చర్యలు :** డాక్యుమెంటేషన్‌లో ఉన్న ఈ లోపాలను తీవ్రమైన ఉల్లంఘనలుగా యూజీసీ పరిగణిస్తే యూనివర్సిటీ యాజమాన్యంపై ఐపీసీ సెక్షన్ల కింద క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది. ఐపీసీ సెక్షన్ 420 : తప్పుడు లేదా అసంపూర్ణ సమాచారంతో యూజీసీని మోసం చేయడానికి ప్రయత్నించినట్లు రుజువైతే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేయవచ్చు. ఐపీసీ సెక్షన్ 468, 471 : డాక్యుమెంట్లను తప్పుగా సృష్టించడం లేదా మార్చడం వంటివి జరిగితే ఈ సెక్షన్లు వర్తిస్తాయి. ఐపీసీ సెక్షన్ 120B : నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడానికి యూనివర్సిటీ యాజమాన్యం కుట్ర పన్నినట్లు తేలితే ఈ సెక్షన్ కింద చర్యలు తీసుకోవచ్చు. ఈ పరిణామాలు కేవలం యాజమాన్యానికే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. ఒకవేళ యూనివర్సిటీ గుర్తింపు తిరస్కరించబడితే విద్యార్థుల డిగ్రీలకు చట్టబద్ధత ఉండకపోవచ్చు. అంతేకాకుండా యూనివర్సిటీ ఆర్థిక స్థిరత్వం కూడా దెబ్బతినే అవకాశం ఉంది.

## వరిలో సాలు నాటు విధానం వలన దోమపోటు నివారణ



**సుండుపల్లె మేజర్ న్యూస్:** మండలంలోని సిద్ధారెడ్డి గారి పల్లికి చెందిన కౌలు రైతు. గిటకాల లక్ష్మయ్య రెండు ఎకరాముల పొలంలో గురువారం బీపీటీ రకం వరి నారు నాటించడం జరిగినది, అందులో ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులు వీర నాగయ్య, ఆంజనేయులు నాయుడు,కలిసి సాలు నాటు విధానం వలన గాలి వెలుతురు బాగా వస్తుందని. పిలకల శాతం బాగా వస్తాయని, రైతులకు కలుపు ని కలుపు కావలసిన కూలీలు ఖర్చు తగ్గుతుందని దోమపోటును నివారించవచ్చుని ఎలుకల బారి నుండి కాపాడుకోవచ్చు వచ్చాని తెలిపినారు. ఈ విధముగా మండలములోని ప్రతి ఒక్క రైతులు ఈ విధానాన్ని పాటించడం వలన అధిక ఆదాయం పొంది ఖర్చులు తగ్గి రైతులకు ఎంతో ఉపయోగదాయకంగా ఉంటారని ఈ విధానాన్ని పాటించాలని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ వీర నాగయ్య, ఈ నటించార్జ్ ఆంజనేయులు నాయుడు, లీడ్ ఫార్మర్ షబానా, రైతు గెటగాళ్ల లక్ష్మయ్య, పాల్గొన్నారు.






# ఎరువులు, పురుగుల మందు దుకాణలను తనిఖీ చేసిన అధికారులు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు లోని ఎరువుల మరియు పురుగు మందుల దుకాణాలను రాజంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం వ్యవసాయ అధికారి పవన్, రాజంపేట మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి, కోడూరు మండల వ్యవసాయ అధికారి సందీప్, ఇన్స్పెక్షన్ చేసి రిజిస్టర్లు, రికార్డ్స్, స్టాక్స్ ను పరిశీలించడం జరిగింది. ప్రతి ఒక్కరూ రిజిస్టర్, బిల్ బుక్స్ సక్రమంగా మైంటైన్ చేయాలని, ఎవరు ఎమ్మార్పీ ధరకి మించి అమ్మినా, అనుమతి లేని ఏరువులు, పురుగు మందులు అమ్మిన, ఎవరైనా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కొన్ని దుకాణలలో స్టాక్ రిజిస్టర్, బిల్స్ అప్డేట్ చేయనందుకు, తదుపరి సరిచేసే వరకు 106.8 మెట్రిక్ టన్నులు, విలువ రూ.37,87,042/- అమ్మకం నిలుపుదల చేయడం జరిగింది అని అధికారులు తెలిపారు. రైల్వే కోడూరు లోని ప్రతి ఒక్క షాపును క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని వ్యవసాయ అధికారులు తెలిపారు.





## ఒంటిమిట్టలో కూటమి ప్రచార హోరు



**(మొదటి పేజీ తరువాయి)**చేస్తున్న ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

**ప్రచారంలో దూసుకెళ్తున్న యువ నేతలు,,,**

ఒంటిమిట్ట ఉప ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ తరఫున మంత్రులతో పాటు యువ నేతలు కూడా దూసుకుపోతున్నారు. రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో శాప్ చైర్మన్ అనిమి రవి నాయుడు, ఖాదీ చైర్మన్ కేకే చౌదరి లు యువ జడ్పిటిసి అభ్యర్థి ముద్దుకృష్ణ రెడ్డి కోసం జోరుగా ప్రచారం నిర్వహించారు. అలాగే జనసేన నేతలు ఎల్లటూరి శ్రీనివాసరాజు, టిడిపి నేతలు హరి ప్రసాద్ తో పాటు రాజంపేట పార్లమెంట్, నియోజకవర్గం, మండల స్థాయి నేతలు కూడా జోరుగా ప్రచారం నిర్వహించారు.

**సీనియర్ నాయకుల జోరు,,,**

ఒంటిమిట్ట ప్రచారంలో కొందరు సీనియర్ నాయకులు జోరు పార్టీ కోసం వాళ్ళు పనిచేస్తున్న తీరు చూస్తుంటే ముచ్చట వేస్తుంది. ముఖ్యంగా కొందరు నాయకులు తమ వాక్యాతుర్యంతో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ ప్రభుత్వం అందించే పథకాలను వివరిస్తూ, ప్రజలకు మంచి ఎలా జరుగుతుందో చెప్తున్న తీరుతో ఓటర్లు కూడా ఓటమి అభ్యర్థికే ఓటు వేస్తామని నేరుగా హామీ ఇచ్చే స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. మండుటెండలను కూడా లెక్కచేయకుండా టిడిపి అభ్యర్థి గెలుప లక్ష్యంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు, అధ్యక్షులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు ఇలా ఒకరేమిటి పార్టీ గెలుపు తమ గెలుపుగా భావించి ప్రతి ఒక్క తెలుగు తమ్ముడు మండలాన్నీ తమ ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. మొత్తానికి ఆలస్యంగా అయినా తెలుగు తమ్ముళ్లు పక్కా వ్యూహంతో ప్రచారం కొనసాగిస్తూ ఉండడంతో టిడిపి గెలుపు గ్యారెంటీ అనే పరిస్థితి ఒంటిమిట్టలో మొదలైంది.









## రండి కలిసి టీ తాగుదాం రా కార్యక్రమం విజయవంతం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తలపెట్టిన రండి కలిసి టీ తాగుదాం రా అనే కార్యక్రమం విజయవంతమైనట్లు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులుడాక్టర్‌లక్ష్మీప్రసాద్ తెలిపారు. గురువారం సంబేపల్లి మండలం మండలపరిషత్‌అభివృద్ధి కార్యాలయ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున మండల అభివృద్ధి అధికారి సిఎం రామచంద్ర,మండలతాసిల్దారు సుబ్రహ్మణ్యం రెడ్డి , సచివాలయ సిబ్బందితో కలిసి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రండి కలిసి టీ తాగుదాం రా అనే కార్యక్రమం నిర్వ హించారు. గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌సభ్యులందరూకార్యక్రమాన్నిజయప్రదంచేశారు. ఈ సందర్భం గా సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎంప్లాయిస్ సమస్యలపై జిల్లా తరపునరాజీలేనిపోరాటాలనుచేపట్టిఎంప్లాయిస్ పక్షాన పోరాడుతామన్నారు.

## నేడు మిట్స్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతం

– ప్రజలు తరలి రావాలని యాజమాన్యం పిలుపు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) వారు మదనపల్లె పట్టణంలోని స్థానిక రెడ్డెప్ప నాయుడు కాలనీలో వరలక్ష్మీ వ్రతం పూజ కార్యక్రమాన్ని నేడు అనగా (శుక్రవారం) మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతాని పట్టణంలోని మహిళలు హాజరై అమ్మవారిని దర్శించుకొని అమ్మవారిని స్మరించు కోవలసిందిగా ఆయన తెలిపారు.శ్రావణ మాసంలో చాలా మంది హిందువుల ఇళ్లన్నీ దేవాలయాలుగా మారిపోతాయని,ఈ నెలలో శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.వరలక్ష్మీ వ్రతం ఎంతో పవిత్రమైందని,ఈ వ్రతంలో పాల్గొన్న మహిళలకు ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు.కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించలేచి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## ఎంఎల్‌సి రమేష్ యాదవ్‌పై దాడి అమానుషం

కో ఆప్షన్ కలీం భాష



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పైజరిగిన దాడి అమానుషమని సుండుపల్లి వైఎస్ఆర్ సిపి కో ఆప్షన్ కలిం భాష పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీపై దాడి చేయడం ఎంతవరకు న్యాయ సమ్మతమని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లే ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు చేతులు ఎత్తేయడం, ప్రజాస్వామ్య విలువ లను దిగజార్చుతుందన్నారు. ఒక గ్రామంలో వాహనం అడ్డగించి, దానిని ధ్వంసం చేయడం, బీసీ వర్గానికి చెందిన రమేష్ యాదవ్ పై, అలాగే వేల్పుల రాము అనే వ్యక్తిపై దాడులు చేయడం ఆధారంగా అధికార పార్టీ దౌర్జన్యంపై ఆధారపడుతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు.

## చిన్నపిల్లల వ్యాధులపై ఫోన్లో సంప్రదించండి

ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ దిలీప్ గుప్తా




**సుండుపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నపిల్లల వ్యాధులపై తాను అందుబాటులో లేనప్పుడు ఫోన్ లో కూడా సంప్రదించవచ్చని ప్రభుత్వ వైద్య అధికారి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దిలీప్ గుప్తా పేర్కొన్నారు. డాక్టర్ ఫోన్ నెంబర్. 8125704277, సంప్రదించాలని, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ దిలీప్ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తామని కావున పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స లు చేయించుకోవచ్చని తెలియజేశారు. అలాగే డాక్టర్ ఫర్హా ఖనం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ పి పెరిగిందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవచ్చని కావున ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు.

# చేనేత రంగానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలి

– చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం – శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చేనేత రంగం మనుగడ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి నేతన్న కుటుంబాలను ఆదుకోవాలని చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోడెం నాగరాజుడిమాండ్ చేశారు.గురువారం శ్రీచౌడేశ్వరి ఆలయం కూడలి వద్ద చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోడెం నాగరాజ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘన ంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఐక్యవేదిక రాయలసీమ ప్రచార కార్యదర్శి వెంకటరమణ, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు,టిడిపి సీనియర్ నాయకులు కమలా మర్రి కృష్ణ,చేనేత సంఘం నాయకులు పురుం సహదేవ,టిడిపి చేనేత నాయకులు వేమయ్య, అన్నమయ్య జిల్లా బెస్త సంక్షేమ సంఘం అధ్యక్షులు మడితం రమణ,చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్,పట్టణ అధ్యక్షుడు శివ కుమార్, పట్టణ కార్యదర్శి ఆనంద్, సుబ్బయ్య,నరసింహ రెడ్డి, శివయ్య,అడపా సురేంద్ర,శంకర్ యాదవ్ తోపాటు చేనేత సంఘం నాయకులు హాజర య్యారు.ఈ సందర్భంగా మోడెం నాగరాజ మాట్లాడుతూ చేనేత కార్మికుడికి వారి కుటుంబానికి ఉచిత ఆరోగ్య బీమాను ప్రభుత్వం అమలు చేయాలని,45 ఏళ్లు వచ్చిన వారిని పెన్షన్ ఇవ్వాలని కోరారు.చేనేత రంగంలోపెట్టుబడులు భారీగా పెరిగిన నేపథ్యంలో నేతన్న కు సిల్క్ రాయితీ,చేనేత వర్క్ షెడ్స్,పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. వ్యవసాయం తర్వాత చేనేత రంగం మాత్రమే ఎక్కువ మందికి జీవనోపాధి అందించే రంగంగా కొనసాగుతొందని కావున ఈ రంగం మనుగడకు అన్ని చేనేత సంక్షేమ పథకాలు యధావిదిగా కొన సాగించాలని డిమాండ్ చేశారు.టిడిపి నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) మాట్లాడుతూ చేనేత కార్మిక కుటుంబాల అందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.చేనేత రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.మదనపల్లెలో చేనేత రంగం మరింత పురోభివృద్ధి సాధించడానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారం అభినందనీయమని కొన యాడారు.అంతే కాకుండా చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రాయితీ ఇవ్వడంతో పాటు 5 శాతం జియస్టి మినహాయింపు ఇవ్వడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చేనేత రంగానికి ఎంతో ఘనమైన చరిత్ర కలిగి ఉందని,బట్టలు నేయడం ద్వారా మనిషి గౌరవాన్ని ఔన్నత్యాన్ని చాటిచెప్పిన నేతన్న నేడు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితిలో చిక్కుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చేనేత రంగాన్ని,నేతన్న కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.చేనేత రంగం మనుగడ కోసం చిత్తశుద్ధితో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేసి అండగా నిలవాలన్నారు.చేనేత కార్మిక సంఘం నాయకులు పురుం సహదేవ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మంది ఆధారపడి జీవనం సాగుస్తున్నది చేనేత రంగమని ఇది మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.చేనేత రంగానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలని,చేనేత కార్మికులకు విరివిగా రుణాలు, రాయితీలు అందించాలన్నారు.చేనేత రంగానికి ప్రసిద్ధిగాంచిన నీరుగట్టువారిపల్లెకు ప్రత్యేక గుర్తింపు నివ్వాలని కోరారు.బెస్త సంఘం మడితం రమణ మాట్లాడుతూ చేనేత అంటే మదనపల్లిలో గుర్తుకు వచ్చేది నీరుగుట్టువారి పల్లి అని గుర్తుచేశారు.చేనేత వస్త్రాలకు ప్రభుత్వం విస్తృత ప్రచారంతో పాటు అమ్మకాలను ప్రోత్సాహించాలని కోరారు.టిడిపి నాయకులు వేమయ్యతోపాటు ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముడి సరుకులు రాయితీతోపాటు,చేనేత రంగం మళ్లీ జీవం పోసుకోవడానికి మరిన్ని ప్రోత్సకాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దేశంలో రైతన్న తర్వాత నేతన్న మాత్రమే కష్టాన్ని నమ్ముకొన్నాడని గుర్తు చేశారు.నేడు చేనేత,చేతి వృత్తుల మనుగడ దయనియంగా మారిందని ఈ నేపథ్యంలో ప్రభుత్వం చక్కదిద్ద డానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్య వేదికసంఘంనాయకులు,ప్రతినిధులు, కార్మికులు, స్థానిక నీరుగట్టువారి పల్లి నేతన్నలు పాల్గొన్నారు.

# వాల్మీకి ఎస్టీ బిల్లుకై ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి అమిత్ షాలకు వినతి

ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ కలిసిన వాల్మీకి నాయకులు – వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి అమిత్ షాలకు వాల్మీకి ఎస్టీ బిల్లు సాధన కోసం వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు,నాయకులు మేకల విజయ్ మోహన్లు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణను కలసి మాట్లాడడం జరిగిందని గుర్తుచేశారు.అలాగేఢిల్లీజంతర్‌మంతరులో చండి ఘర్,దిల్ బాగ్ ,సంగం కుమార్,వివిధ రాష్ట్రాల వాల్మీకినాయకులతో కలసి పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించిన విషయాన్ని ఎంపీల దృష్టికి తీసుకెళ్ళి ఎస్టీ బిల్లుకు అండగా నిలవాలని కోరుతూ వినతి పత్రంఅందజేయడంజరిగిందన్నారు. ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ ఏపీలో వాల్మీకిలను ఎస్టీ జాబితాలో పునరుద్ధ రించాలని ఇందుకు పార్లమెంట్ సమావేశాల్లో వాల్మీకి ఎస్టీ బిల్లుకు ఎంపీల మద్దతు కూడగట్టడంజరుగు తోందనితెలిపారు.ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనేత్తి న్యాయం చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణను కోరామన్నారు. అదేవిధంగా ఢిల్లీ నందు పలువురుకేంద్రమంత్రులనుకలసివాల్మీకి బోయిల ను ఎస్టీ జాబితాలో చేర్చే అంశానికి మద్దతుగా నిలవాలని అభ్యర్థించినట్లు తెలిపారు. గడిచిన 56 ఏళ్లుగావాల్మీకులఎస్టీబిల్లుకు మద్దతు కూడగట్టడానికిరాజీలేనిపోరాటం సాగిస్తున్నవి షయాన్నివారు గుర్తుచేశారు.కేంద్రంలోనిబిజెపి, రాష్ట్రంలోని టిడిపి వాల్మీకి ఎస్టీ బిల్లు పునరుద్ధరి స్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఏడాది పూర్తయినా ఇప్పటి వరకు స్పందించకపోవడంవారివైఖరికి నిదర్శనమ న్నారు. ఇప్పటికైనాదీనిపైపార్లమెంట్‌ఎస్టీబిలు ్లప్రవే శపెట్టి ఆమోదంచేయాలనిలేనిపక్షంలోజాతీయ స్థాయి లోఉద్యమాలుఉధృతంచేస్తామని హెచ్చరించారు.

## చేనేత రంగం,కార్మికులకి అండగా కూటమి ప్రభుత్వం

– నేతన్నల సంక్షేమానికి సీఎం చంద్రబాబు చొరవ భేష్ – ఎమ్మెల్యే షాజహాన్ బాషా




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేనేత కార్మికులు,అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మాస్టర్ వీవర్స్ మాజీ కౌన్సిలర్ నీలకంత, మోడం సిద్ధప్ప,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) కె.వి.నాగరాజు,పవన్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో రైతన్నల తర్వాత రెండో స్థానంలో చేనేత రంగం ఉందని,ఐదేళ్ల వైసిపి పాలనలో నేతన్నలను నిర్లక్ష్యం చేయడంతో తీవ్ర నష్టాలతో కొనసాగుతున్న వారిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తూనే ఇచ్చిన మాట ప్రకారం చేతి మగ్గాలకు 200,మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా కరెంటు అందించే పథకానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందదాయకమన్నారు.చేనేత రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.నీరుగుట్టువారి పల్లి పట్టుచీరలకు ప్రత్యేకత తీసుకొస్తామన్నారు.అనంతరం టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ చేనేత కార్మికుల్లో ఎంతో నైపుణ్యం దాగి ఉందన్నారు.చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంద న్నారు.రాయలసీమ జిల్లాల్లో నీరుగట్టువారిపల్లి చేనేత రంగంలో ప్రసిద్ధిగాంచిందన్నారు.ఇక్కడ నేతన్నలు పట్టు చీరలను ఎంతో అద్భుతంగా తయారు చేస్తారని కొనియాడారు.కూటమి ప్రభుత్వ హయాంలో చేనేత రంగం మహర్దశలో సంతరించుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాటకొండ మధుబాబు, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,జెసిబి మధుసూదన్ రెడ్డి,గుత్తికొండ త్యాగరాజు,బాలమాలి శేఖర్, ఎం.వేమయ్య,మంజునాథ్ పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు,తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.



# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్




**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం సర్వసభ్య సమావేశం విజయవంతం.. అభివృద్ధిపై స్పష్టమైన దిశగా నడిపిస్తు ఓబులవారిపల్లి మండల మీటింగ్‌లో ప్రజల సమస్యలపై దృష్టి సారించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ప్రజలను కార్యాలయ చుట్టూ తిప్పించుకోకుండా ప్రజలకు నిజమైన సేవ అందించాలని అధికారులకు తెలిపారు.ప్రజా అవసరాలపై చర్చలకు బాటలు వేసిన సర్వసభ్య సమావేశం... అభివృద్ధికి కార్యాచరణ రూపొందించడం జరిగినది. ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం (మండల మీటింగ్) నిర్వహించబడింది.ఈ సమావేశంలో పలు మండల స్థాయి అధికారులు, కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం ప్రజలకు సరియైన రీతిలో సంక్షేమ పథకాలు అందడంతో పాటు ప్రతి మండలంలో అభివృద్ధి స్పష్టంగా కనిపించడం. అందుకే మనం ఎప్పుడూ ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి.మనం ప్రజలకు మూడు నెలల నుంచి ఏమి చేసాము, ఏం చేయబోతున్నామో స్పష్టంగా చెప్పాలి. కార్యాలయ చుట్టూ తిప్పించుకోకుండా ప్రజలకు నిజమైన సేవ అందించండి. ప్రజల పనులు త్వరితగతిన పూర్తిచేయడమే మన ప్రాధాన్యమవ్వాలి" అని అధికారులను ఆదేశించారు.సమావేశంలో పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా మండల అభివృద్ధి ప్రణాళికలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితులు లాంటి అంశాలపై సమీక్ష జరిగింది. ప్రజల అభ్యర్థనల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశం ద్వారా ప్రజలకి ప్రభుత్వ పనితీరు పై నమ్మకం పెరిగేలా స్పష్టతను తీసుకువచ్చిన అరవ శ్రీధర్ , అనుసంధాన పరంగా మండల అభివృద్ధికి కావాల్సిన మద్దతు నిచ్చేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.





# ఎమ్మెల్యే చేతుల మీదగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కలకడ,మేజర్‌న్యూస్ :** పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా గుడిబండ పంచాయతీ గొల్లపల్లికి చెందిన తెల్ల మేకల రెడ్డప్ప కు ఆరోగ్యం సరిగా లేని కారణంగా సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ఆయుపట్టు అని, కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. తెల్ల మేకలరెడ్డప్పమాట్లాడుతూకొన్ని దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీతోనే ఉన్నానని మా గ్రామంలో పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేశాననినాఆరోగ్యం బాగోలేకపోతే ఎమ్మెల్యే సహకారంతో నాకు సీఎంఆర్ఎఫ్ ఫండ్ డబ్బురావడంఆనందంగాఉందనిఈ సందర్భంగాముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానుఅని తెలియజేశారు.కలకడ మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ బరకం శ్రీనివాసరెడ్డిగుడిబండపంచాయతీ తెలుగు దేశం పార్టీ నాయకులు ఆనంద్ రెడ్డి,ప్రసాద్ నాయుడు, లోకేశ్వర్ రెడ్డి,ఇతర తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది.

# శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహణ

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ గురువారం నాడు కళాశాల ఎన్ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అన్న నినాదాన్ని వినిపిస్తూ, చెట్లు నాటడం వలన ఏర్పడే పచ్చదనం, శుద్ధమైన వాయువు, కాలుష్య నివారణ, సమయానికి వర్షాలు, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలను వివరించారు. మానవాళి భవిష్యత్తు హితం కోసమే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పారిశ్రామికీకరణ నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న రీఫారెస్టేషన్ కార్యక్రమాలలో యువత భాగస్వామ్యం కావాలన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ "చెట్లు నరికితే ఇక్కట్లు, చెట్లుప్రగతికి మెట్లు" అని, ప్రతి విద్యార్థి కనీసం ఒక్క మొక్కను నాటి, దానికి జీవం పోసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆక్సిజన్ నిల్వలు పెరిగేలా చేయాలంటే




మనందరం కలిసి మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె. రెడ్డయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులుఉత్సాహంగాపాల్గొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను విద్యార్థులే స్వీకరించగా, ఈ కార్యాచరణ ప్రతి సంవత్సరం చేపట్టాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఇంటింటా వరలక్ష్మీ వ్రతానికి సర్వం సిద్ధం చేసుకుంటున్న మహిళలు

### అమ్మవారి ఆలయాలు ముస్తాబు

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే వరలక్ష్మీ వ్రతం మహిళలకు వరం రావమ్మ వరలక్ష్మీ మా ఇంటికంటూ వరలక్ష్మీ వ్రతానికి ప్రతి ఇంట సిద్ధం చేసుకుంటున్నారు. గురువారం, పొద్దున్నుండే ఏ పూల అంగడి చూసిన ఏ పండ్ల దుకాణం చూసిన మహిళలతో కిటకిటలాడిపోయాయి. శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాల నుండి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు కంకర్యాలుఇంట్లోనే చేసుకునే అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారి వ్రత దీక్షను మహిళలు చేపడుతారు. పూలు పండ్లు కొనలేని స్థితికి ఆకాశాన్నిఅంటేధరలు. అయినా అమ్మవారికి కావలసిన ప్రతి ఒక్కటి కొనుగోలు చేయడంతో పాటు వరలక్ష్మీ వ్రతం రోజున బంగారంకొనడం కూడా ఒక ఆనవాయితీగా మహిళలకు మక్కువగా ఆచరిస్తారు. వరలక్ష్మీ



వ్రతాన్ని చేపట్టిన ప్రతి ఇల్లు సుఖ సంతోషాలతో అమ్మవారికి కరుణాకటాక్షం కలుగుతుందని ముత్తైదులకు వాయనాలు ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకోవడం మన సాంప్రదాయమని మహిళలు అంటున్నారు.

# చేనేతల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు మాజీ సీఎం జగన్

### – చేనేత రంగాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలి – మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చేనేత రంగాన్ని,చేనేత కార్మికులకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.గురువారం వైకాపా అన్నమయ్య జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు శీలం రమేష్ ఆధ్వర్యంలో నీరుగట్టువారిపల్లెలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు నిస్సార్ హమద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా చేనేత కార్మికులు జి.కృష్ణయ్య,కె.రమణయ్య ,కె.చిన్నప్ప, జి.రామాంజులు, పి.నాగరాజ, ఆర్.రమణ, ఎస్.సురేంద్ర రెడ్డి ,ఎస్.వెంకటేష్,ఎస్.ప్రసాద్, పి.లక్ష్మీపతి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ వైఎస్సార్సీపి ఐదేళ్ల పాలనలో చేనేత రంగం మహర్దశను సంతరించుకుందన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేనేత రంగం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారన్నారు.ముఖ్యంగా అర్హులైన నేతన్నలకు ఏడాదికి రూ.24 వేలు,రాయితీ పాస్ పుస్తకాలు,ముడి సరుకు ధరలు తగ్గింపు వంటి నిర్ణయాలు చేనేత కార్మికులకు ఎంతో మేలు చేశాయన్నారు.చేనేత రంగానికి నీరుగట్టువారి పల్లి ఎంతో ప్రసిద్ధి గడించిందని, సుమారు 80 వేల కుటుంబాలు ఏ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు.చేనేత రంగాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం వైసిపి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు శీలం రమేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేనేత కార్మికుల శ్రేయస్సుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు.తొగట కార్పొరేషన్ ఏర్పాటు చేసి విరివిగా రుణాలు అందించారన్నారు.నేతన్న నేస్తం పథకం కింద ప్రతి చేనేత కార్మికుల ఖాతాల్లో రూ.24 వేలు జమ చేసి వారికి అండగా నిలిచారన్నారు. అయితే ప్రస్తుతం చేనేత రంగం పరిస్థితి దయనీయంగా మారిందని,కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేనేత కార్మికులకు ఒరిగింది శూన్యమన్నారు.చేతి మగ్గాలకు 200,మం మగ్గాలకు 500 ఉచిత విద్యుత్తును వెంటనే అమలు చేయాలన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన చేనేత కార్మికులకు 2 కుంటల స్థలం,మగ్గాలు ఏర్పాటు చేసుకునేందుకు సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దండు రామాంజులు,అనంత మునిశేఖర్, కౌన్సిలర్ రామిశెట్టి శివయ్య,బీరంగి రేవతి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు,చరణ్,శారదా రెడ్డి,మేరీ,వినుతా భాయి,నాగమణి,అమ్మాజాన్ మరియు పెద్దసంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# తాగునీరు ఏర్పాటు చేసిన వద్ద కంపు కంపు

## ప్రధాన కార్యాలయాల వద్ద మూత్రవిసర్జన ఏమి పట్టనట్లు అధికారులు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** నలుగురికి గొంతు తడుపుదామని ప్రధాన కార్యాలయాల వద్ద వచ్చే ప్రజలకు శాశ్వతంగా నీరు తాగేందుకు ఉండాలన్న మంచి ఉద్దేశంతో 2012లో ఈ యొక్క తాగునీటి పథకం కింద పంచాయతీ నిధులతో ఏర్పాటు చేశారు.అప్పుడు విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ కూడా సహకారం అందించారు. ప్రస్తుతం గత నాలుగు సంవత్సరాల నుండి చూస్తే త్రాగునీటి కుళాయిల వద్ద అక్కడనే నివసిస్తున్న కొందరు వ్యక్తులు బట్టలు ఉతుక్కోవడం అక్కడే స్నానాలు చేయడం అక్కడే మూత్ర విసర్జన చేయడం వంటి కంకర్యాలు జరుగుతున్న అదొక మహత్తర కార్యక్రమం మాదిరిగా ప్రధాన కార్యాలయాల అధికారులు ఏమీ పట్టనట్లు చూస్తూ వెళుతుండడం విడ్డూరంగా ఉందని ఆ ప్రాంతాన్ని చూసిన ప్రజలు వాపోతున్నారు. ప్రధాన కార్యాలయాలకు అడుగు పెట్టాలంటే మొదటిలోనే ఈ కంపును భరిస్తూ ముందుకు లోనకు వెళ్లాలి ఇవన్నీ చూసిన ఏ అధికారికి పట్టదు ఎవరిదో కారు తెలియదు ఎందుకు అక్కడ ఉంచారో తెలియదు దాని మాటున మలమూత్ర విసర్జన జరుగుతున్న ఏమి పట్టనట్లు ఉన్నారన్న విమర్శలు లేకపోలేదు. ప్రధాన కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉండేలా శుభ్రతకు మారిపోయారు గా స్వచ్ఛ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అక్కడ మాత్రం కంపు కంపు కొడుతూ చెత్త దర్శనమిస్తుంటుంది. ఎక్కడో రెండు పొరకలు పట్టుకొని ఫోటోలు ఇస్తున్నారన్న విమర్శలు గొప్పమంటున్నాయి. మాకు ఏమిలే మా కార్యాలయాలలో వద్ద శుద్ధినీరు తాగుతున్నాం ప్రజలు ఎలా పోతే మాకేంటని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గొప్పమంటున్నాయి. ఏమని ఎవరన్నా ప్రశ్నిస్తే వారిపై ప్రధాన కార్యాలయాల వారు కన్ను ఎర్ర చేస్తున్నారన్నది సమాచారం. ఉన్నత స్థాయి అధికారులు వస్తున్నారు అంటే అప్పటికప్పుడు రోడ్లను శుభ్రపరిచి ఆ ప్రధాన కార్యాలయాలకు వెళ్లే ఇరువైపులా చున్నపుగీరలు వేసి స్వాగతం పలుకుతారు. కంపు మాత్రం ఎవరికీ కనబడదు ఇకనైనా ప్రధాన కార్యాలయాల వద్ద జరుగుతున్న వాటిపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో స్వచ్ఛ గ్రామ పంచాయతీగా అధికారులే తీర్చిదిద్దాల్సింది పోయి ఎలా మారుస్తారో వేచి చూద్దాం.




# చిట్వేలి పట్టణంలో ఎరువుల దుకాణాలపై తనిఖీ

## అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు - వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్



**చిట్వేలి, మేజర్న్యూస్ :** రైతులకు అందు బాటులో ప్రభుత్వం నిర్దేశించిన ధరలు రైతులకు అందుబాటులో ఉండేలా మండలంలోని ఎరువులు పురుగుల మందుల దుకాణదారులు అన్ని సక్రమంగా ఉండేలా వ్యవహరించాలని అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని చిట్వేలి మండల వ్యవసాయ శాఖ అధికారి జి సుధాకర్ తెలిపారు. గురువారం ,చిట్వేలి పట్టణంలోని ఎరువుల దుకాణాలను పురుగుమందులను తనిఖీ చేశారు రిజిస్ట్రేషన్లు రికార్డ్స్ స్టాక్‌ను పరిశీలి ంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డ్స్ స్టాకును సక్రమంగా ఉంచాలన్నారు ఏ ఒక్కరు రిజిస్టర్ బిల్ బుక్స్ సక్రమంగా మైంటైన్ చెయ్యలేక పోయినా ఎమ్మార్పీ ధరకుమించి ఎరువులు పురుగు మందులు అమ్మిన అనుమతి లేని ఎరువులు పురుగు మందులు అమ్మిన అటువంటివారిపైకఠినచర్యలు తీసుకుంటా మని ఆయన హెచ్చరించినట్లు తెలిపారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాస పరమేశ్వర సంఘం ఎరువుల దుకాణం నందు గ్రీన్ స్టార్ కంపెనీకి సంబంధించి బిజెపి స్టాకును రిజిస్టర్లో అప్లోడ్ చేయనందుకు తదుపరి సరి చేసే వరకు 26. 95 మెట్రిక్ టన్నులు విలువ 7, 27, 650, అమ్మకం నిలుపుదల చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఎవరినైనా ఉపేక్షించేది ఉండదని నిబంధనలు ఉల్లంఘిస్తే అటువంటి ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# నేటి విద్యార్థు లే రేపటి శాస్త్రవేత్తలు

## వారిని ప్రోత్సహించడం సైన్సు ఉపాధ్యాయుల బాధ్యత - సైన్స్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి



**రాజంపేట,మేజర్న్యూస్ :** బాలల లోని అన్వేష ణాత్మక ఆలోచనలు పెంపొందటానికి ప్రతి విద్యార్థినీ సైన్స్ సంబంధిత పోటీలలో పాల్గొనేలా ఉపాధ్యా యులు తీర్చిదిద్దాలని సైన్సు కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి అన్నారు.రాజంపేట బాలికల ఉన్నత పాఠశాల నందు గురువారం నిర్వహి ంచిన డివిజనల్ స్థాయి ఇన్స్పైర్ మానాక్ అవగా హన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలకు వారి మనసులో నుండి పుట్టుకొచ్చిన అన్వేషణాత్మక ఆలోచనలను ప్రాజెక్టులుగా రూపొందించేటట్లు ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మండలి విభాగం మరియు ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మనాక్ అవార్డుల కొరకు ఈ ప్రాజెక్టులను సమర్పించాలన్నారు. 6-12 తరగతులు చదువు తున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునని అన్నారు. ఒక్కొక్క పాఠశాల నుండి గరిష్టంగా 7 నామినేషన్లు సమర్పించవచ్చునని తెలిపారు. విద్యార్థులు సమర్పించిన నామినేషన్లను జాతీయ స్థాయిలో పరిశీలించి అత్యుత్తమ అన్వేషణాత్మక ఆలోచనలను ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక చేస్తార న్నారు. అవార్డుకు ఎంపికైన ఒక్కొక్క విద్యార్థికి పదివేల రూపాయలు నగదును అందిస్తారన్నారు. వీరికి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రాజెక్టుకు మేధోసంపత్తి హక్కులు ఇస్తారన్నారు. కాబట్టి ప్రతి పాఠశాల నుండి విద్యార్థులను ప్రోత్సహించి ఇన్స్పైర్ అవార్డుల కొరకు సెప్టెంబర్ 15 లోపు నామినేషన్ సమర్పించాలన్నారు.రాజంపేట డివిజన్ పరిధిలోని 7 మండలాల నుండి సైన్స్ ఉపాధ్యాయులు ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యారని తెలిపారు. రాజంపేట డివిజన్లో భౌతికశాస్త్రం మరియు జీవశాస్త్రము నందు సాంకేతికతను జోడించి సృజనాత్మక బోధన చేస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న బోగా వెంకటసుబ్బయ్య, మరియు శివప్రసాద్ లను సైన్సు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. జయలక్ష్మి , రిసోర్స్ సభ్యులు బోగా వెంకటసుబ్బయ్య, గంగాధర్, మరియు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్:** రాయచోటి పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా పర్యాటక శాఖ, తదితర శాఖల ఆధ్వర్యంలో గురువారం నాడు అన్నమయ్య జిల్లా రాయచోటి లోని డైట్ కళాశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం నోడల్ అధికారి నాగభూషణం మాట్లాడుతూ భారతదేశానికి 1947, ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని, మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి ఎంతోమంది త్యాగ ఫలితమే మన దేశానికి స్వాతంత్రం అన్నారు. వారి యొక్క కృషి, స్వాతంత్రం యొక్క విలువలను స్మరించుకునేందుకు ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ మీద అవగాహన సదస్సు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం నందు ఆ శాఖ సీజీఎం / పిఎంఎం జానకిరామ్ వారి సిబ్బందితో కలిపి పి యం సూర్య ఘర్ మీద అనగా సోలార్ రూఫ్ టాప్ గృహ అవసరాల కొరకు నిర్వహించిన చర్చలు ప్రజలకు పీఎం సూర్య గర్ పైన అవగాహన కల్పించి విరివిగా ఈ సబ్సిడీ గల అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి మరియు రాజంపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ రాజశేఖర్ రెడ్డి డి ఈ లు సురేంద్రనాథ్, భాస్కరరావు, మురలీధర్ రెడ్డి మరియు ఏఈలు ఎంవీ చంద్రశేఖర్, కుమార్, ఈశ్వర్ రాజు, సఫీ శ్రీనివాసులు, యోగా నందం, సుబ్రహ్మణ్యం, కిరణ్ కుమార్, చలపతి, బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# జనగణమన సృష్టికర్త రవీంద్రనాథ్ ఠాగూరుకి ఘన నివాళి

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి ఆధ్వర్యంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది గురువారం భారత జాతీయగీత సృష్టికర్త దివంగత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని పురస్కరించుకొని కళాశాల ఆవర ణంలోని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.రవీంద్రనాథ్ ఠాగూర్ 1861 మే 7న జన్మించారని,1941 ఆగస్టు 7న మరణించారని ఆయన అనిబిసెంట్ పిలుపు మేరకు క్రీస్తుశకం 1919లో మదనపల్లికి విచ్చేసి కళాశాలలోని ఒక గదిలో కూర్చుని భారత జాతీయ గీతాన్ని ఆంగ్లంలోకి అనువదిం చారని,అందుకే ఆ గదికి ఠాగూర్ రూమ్ అనే పేరు వచ్చిందని ఈ సందర్భంగా సిబ్బంది గుర్తు చేసుకున్నారు.కాగా అప్పటి కళాశాల ప్రిన్సిపాల్ జేమ్స్ కజిన్స్ సతీమణి,ప్రముఖ సంగీత కళాకారిణి మార్గరెట్ కజిన్స్ జాతీయ గీతానికి బాణీ కట్టగా భారత జాతీయ గీతాన్ని బి.టి కళాశాల విద్యార్థులు మొదటిసారిగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు,డాక్టర్ జి.చిన్నారెడ్డికళాశాలసీనియర్అసిస్టెంట్ఎస్.ఎ.కరీం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్కూలుకు నీళ్ల ట్యాంకును వితరణ చేసిన వాసవి క్లబ్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనటువంటి రోజువారి అవసరాలకు అవసరమైనటువంటి నీళ్ల ట్యాంక్ కొరకు మొన్న 5వ తేదీ మన వాసవి క్లబ్ సభ్యులు వెళ్ళినప్పుడు స్కూల్ అధ్యాపక బృందం నీళ్ల ట్యాంక్ ఒకటి 2000 లీటర్లు కావాలని అడిగారు దానికి వెంటనే సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుండే మన వాసవి క్లబ్ సభ్యులైనటువంటి కామిశెట్టి బద్రీనాథ్, చక్రవర్తి ,నేతాజీ మరియు కామిశెట్టి గోవర్ధన్ వారి కుటుంబ సభ్యుల తరపున స్వచ్ఛందంగా 2000 లీటర్ల వాటర్ ట్యాంక్ డొనేట్‌చేయడంజరిగినది.వాసవిక్లబ్‌ఆధ్వర్యంలో స్కూల్ అధ్యాపక బృందానికి అందివ్వడం జరిగినది. ఫ్యామిలీ. దాతలుగా ముందుకు వచ్చి నీళ్ల ట్యాంక్ అందజేయు కార్యక్రమంలో మనల్ని కూడా ఆహ్వానించడం ఈఅవకాశం మన వాసవి క్లబ్ కు ఇవ్వడం మాకు ఎంతో సంతోషకరాన్ని ఇచ్చింది.వారికి వారికుటుంబసభ్యులందరికీ వాసవి క్లబ్ సభ్యుల తరపున మా యొక్క ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేసుకుంటున్నాము.ఈకార్యక్రమంకువచ్చి విజయవంతం చేసినటువంటి వాసవి సభ్యులందరికీ మా యొక్క ధన్యవాదములు.

# జగనన్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాజీ ఎమ్మెల్యే చింతల



**కేవి పల్లి మేజర్‌న్యూస్** : కేవి.పల్లి మండలం వగళ్ళ గ్రామంలో కరిష్మా కళ్యాణమండపంనందువై.యస్.ఆర్.సి.పి.కార్యకర్తల సమావేశం గురువారం మధ్యాహ్నం పీలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశాలలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమాన్ని గ్రామాలలో ప్రజలలో విస్తృతంగా తీసుకొని పోవడానికి చర్చించడమైనది. ఈ కార్యక్రమం నందు రాష్ట్ర,జిల్లా,నియోజక ,మండల ,గ్రామ స్థాయిలలో వై. యస్.ఆర్.సి.పి.పదవులు పొందిన వారికి "పీలేరునియోజకవర్గంమాజీశాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి సభ పూర్వకంగా నియామక పత్రాలు ఇచ్చి శాలవలతో సత్కరించారు

# అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి అత్యంత కీలకం

**పీలేరు మేజర్‌న్యూస్ :** వివిధ కారణాల అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అత్యంత కీలకమని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో అనేక కారణాల వల్ల అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందిన పేదలకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఆయన మాట్లాడుతూ పలు రకాల అనారోగ్యంతో బాధపడుతూ అప్పులు చేసి చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగకరమని అన్నారు.పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 18 మంది లబ్ధిదారుల కుటుంబాలకు 25లక్షల 99వేల 98 రూపాయలు చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహాయం అందించడం జరుగు తుందన్నారు.



# పుట్టిన బిడ్డ మానసిక శారీరక ఎదుగుదలకు తల్లిపాలే శ్రేయస్కరం

– జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ – ఘనంగా జిల్లా స్థాయి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పుట్టిన బిడ్డ మానసిక శారీరక ఎదుగుదలకు తల్లిపాలే శ్రేయస్కరమని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గురువారం రాయచోటి కలెక్టర్ లోని పిజి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్యక్రమం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముందుగా తల్లి పాలు ప్రాముఖ్యత గురించి ఏ విధమైన అవగాహనను కల్పించారని, అలాగే మీరు వివరించే సమయంలో మీరు గుర్తించిన విషయాలను తెలపాలని, ఉద్యోగం చేస్తున్న వారికి ఏ విధంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇలాంటి కార్యక్రమాల ఆవశ్యకతను గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలను అవగాహన కల్పించేందుకు ముందుగా మీరు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో అడగడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా తల్లిపాల వలన కలిగే లాభాలను ఇతర పాల వలన కలిగే లాభాల వ్యత్యాసాలను చూపుతూ వారికి అవగాహన కల్పించాలని అలాంటి డేటా మీ దగ్గర ఉంచుకొని వారికి తెలియజేయాలని అన్నారు.ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రు పాలు తన బిడ్డకు తాగించాలని, దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడుతాయన్నారు. బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పడతాయని తల్లిపాలకు మించిన శక్తి, ఆహారం ఎందులోనూ ఉండదని తెలియ జేశారు. అంతేకాక పుట్టినది మొదలు ఆరు నెలలు పాటు కేవలం తల్లిపాలే తాగించాలని, ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరాలు తల్లిపా లతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని, దీనివల్ల బిడ్డ మరియు తల్లి యొక్క ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని



తెలియ జేశారు. ముఖ్య ంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ ఎమ్స్, హెల్త్ సూపర్వైజర్స్, అంగ న్వాడీ టీచర్స్ అంగన్వాడి ఆయాలు, ప్రతి గర్భిణీ స్త్రీకి, ప్రసవించిన ప్రతి తల్లికి, వారి ఇంటి నందు కుటుంబసభ్యులకు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిం చాలని తెలియ జేశారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా వారం రోజులపాటు అవగాహన కార్యక్రమా లు చేపట్టడమే కాకుండా తరచుగా తల్లిపాల ఆవశ్యకతను తెలియజేయా లని జాయింట్ కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్ర మంలో జి ఎస్ డబ్ల్యూ లక్ష్మీపతి, ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ కోటేశ్వరి తల్లి పాలు ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం చివర్లో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలకు సంబంధించిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వారిచే తల్లి ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకా పోస్టర్స్‌ను జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హైమావతి, జి ఎస్ డబ్ల్యూ లక్ష్మీపతి, ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ కోటేశ్వరి, సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గౌరవనీయ అతిథి ఉపన్యాసం నిర్వహణ




**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం, ఆగస్టు 7, 2025 న "సిమెంటిషియస్ పదార్థాల లక్షణాలను గుర్తించటం: పరికరాలు, సాంకేతికతలు మరియు అవగాహన" అనే అంశంపై ఒక గౌరవనీయ అతిథి ఉపన్యాసాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా. కె. చిరంజీవి రెడ్డి, పోస్ట్–డాక్టరల్ ఫెలో, ఐఐటీ హైదరాబాద్ నుంచి విచ్చేసి ప్రసంగించారు.వారు తమ ఉపన్యాసంలో సిమెంటిషియస్ పదార్థాల రసాయనిక, నిర్మాణాత్మక మరియు ప్రవర్తనా లక్షణాల విశ్లేషణకు ఉపయోగించే ఆధునిక విశ్లేషణ పరికరాలు మరియు సాంకేతికతలపై లోతైన అవగాహనను అందించారు. ముఖ్యంగా ఎక్స్–రే ఫ్లోరెసెన్స్ (ఎక్స్ ఆర్ ఎఫ్), ఎక్స్–రే డిఫ్రాక్షన్ (ఎక్స్ ఆర్ డి), ఐసోథర్మల్ కాలోరిమెట్రీ, థర్మోగ్రావిమెట్రిక్ ఎనాలిసిస్ (టిజిఏ), ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ (ఎస్ ఇ ఎం/టి ఈ ఎం), ఫోరీయర్ ట్రాన్స్‌ఫార్మ్ ఇన్‌ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ (ఎఫ్‌టిఐఆర్) వంటి పరికరాల వినియోగం గురించి విపులంగా వివరించారు.ఈ ఆధునిక పరికరాలు సిమెంటు పదార్థాల సూక్ష్మ నిర్మాణ విశ్లేషణ, హైడ్రేషన్ ధోరణుల అధ్యయనం, తాపన లక్షణాల గుర్తింపు మరియు రసాయన బంధాల పరిశీలన వంటి అనేక కీలక ప్రక్రియలకు ఉపయోగపడతా యని చెప్పారు. ఈ అవగాహన విద్యార్థులకుమాత్రమేకాక, పరిశోధనల అభివృద్ధికి నిర్మాణ రంగంలోని నాణ్యత నియంత్రణకు ఎంతో ఉపయుక్తమవుతుంద న్నారు.ఈ కార్యక్రమాన్ని డా.ఎన్.ఆర్.గౌతమి (విభాగాధిపతి), డా. టి. నరేష్ కుమార్ (అసోసి యేట్ ప్రొఫెసర్), బి. రఘునాథ రెడ్డి (ఫ్యాకల్టీ కోఆర్డినేటర్) మరియు పార్థసారధిడి(స్టూడెంట్ కోఆర్డినేటర్) పర్యవేక్షణలో విజయ వంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి విశ్వవిద్యాలయ గౌరవనీయులు డా. ఎస్ఎంవీ నారాయణ (ప్రిన్సిపాల్), డా. ఎన్. మల్లికార్జున రావు (రిజిస్ట్రార్) మరియు డా. ఈ. సాయిబాబా రెడ్డి (వైస్ చాన్సలర్) హాజరై ప్రసంగించారు. వారు ఈ తరహా శాస్త్రీయ ఉపన్యాసాలు విద్యార్థులలో పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు.



# ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న యల్లటూరు శ్రీనివాసరాజు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఇన్చార్జి మంత్రి రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తో కూటమి బలపరిచిన అభ్యర్థి విజయం కోసం ఎన్నికల వ్యూహంలో భాగంగా జరిగిన సమావేశంలో పాల్గొని , రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక ఈనెల 12వ తేదీన జరగనున్న జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన తెలుగు దేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి ని ఒంటిమిట్ట మండలంలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాధవరంలో జనసేన నేత యల్లటూరు శ్రీనివాస





రాజు కూటమి శ్రేణులు, స్థానిక ప్రజలతో కలిసి ఇంటి ఇంటికి కరపత్రాలను పంచుతూ కూటమి ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ ప్రచారంనిర్వహించారు.ఈకార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు ,కార్యకర్తలు అభిమానులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# దౌర్జన్యం చేసిన వారిని వదిలేసి.. నాపై కేసులా...

– నా తప్పు ఉంటే ఏ శిక్షకైనా సిద్ధం – ఆదినారాయణ రెడ్డి అక్రమ ఆస్తులపై సిఐడికి ఫిర్యాదు చేస్తా
– జిల్లా ఎస్పీ విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి – సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి



**రాయచోటి ప్రతినిది, మేజర్ న్యూస్:** దౌర్జన్యం చేసిన వారిని వదిలేసి పోలీసులు నాపై కేసులు పెట్టారని మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 సంవత్సరంలో సర్వే నెం. 553లో రెండు ఎకరాల భూమిని ఆది రెడ్డి, ముబారక్ లకు అమ్ముటకు ధర నిర్ణయించుకుని దస్తావేజు వ్రాసి ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఆది రెడ్డి, ముబారక్ లు విక్రయ సమయంలో కేవలం 1.50 సెంట్లు భూమికి మాత్రం డబ్బు చెల్లించడంతో వారికి ఉత్తరం వైపున గల 1.50 సెంట్లు భూమి స్వాధీనం చేయడం జరిగింద న్నారు. దక్షిణం వైపున 0.50 సెంట్లు నా స్వాదీనంలో ఉంచు కున్నట్లు ఆయన తెలిపారు. నా దగ్గర దస్తావేజు పొందిన ఆదిరెడ్డి, ముబారక్ లు మండెం ఆదినారా యణ రెడ్డికు 0.50 సెంట్లకు ఒక నామకార్ధపు దస్తావేజు వ్రాసి ఇవ్వడం జరిగిందన్నారు. ఆదినా రాయణ రెడ్డి నా భూమిలో ఏనాడు స్వాధీనంలో లేడన్నారు. ఆదినారాయణ రెడ్డి నామకార్ధపు దస్తావేజు సహాయంతో 2021లో రాయచోటి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వాజ్యం దాఖలు చేయడం జరిగిందన్నారు. పై వాజ్యం పెండింగ్లో లో ఉండగానే రాయచోటి తహసీల్దార్ మరియు అప్పటి పోలీసులను ఆశ్రయించి భూమిని కొలిచేందుకు నాకు నోటీసులు ఇవ్వడం జరిగింద న్నారు. అప్పుడు నేను 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అప్పటి అధికారులు, మండెం ఆదినారాయణ రెడ్డిలపై రిట్టు పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. హైకోర్ట్ తహసీల్దార్ సబ్ ఇన్స్పెక్టర్, ఆదినారాయణ రెడ్డిలకు వ్యతిరే కంగా సర్వే నంబర్ 553లో గల 0.50 సెంట్లు భూమిపై నా అనుభవం అంతరాయం కలిగించ రాదని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మధ్య కాలంలో ఆదినారాయణ రెడ్డి అతని అనుచరులు నా స్థలంలో రాళ్లు నాటేందుకు ప్రయత్నించడంతో ఈ స్థలంపై నాకు కోర్టు నుంచి ఇంజెక్షన్ ఆర్డర్ కాఫీ ఉందని మీరు వెళ్లి పోవాలని చెప్పినా కూడా నాపై దౌర్జన్యం చేశారని పేర్కొన్నారు. అంతే కాకుండా బూతులు మాట్లాడుతూ కర్రలతో కొట్టేందుకు ప్రయత్నించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై రాయచోటి అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లితే ఫిర్యాదు తీసుకోకుండా నాపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆదినారాయణ రెడ్డి మాపై దౌర్జన్యం చేస్తే మాపై కేసులు కట్టడం ఎమిటని ఆయన ప్రశ్నించారు. ఆదినారాయణ రెడ్డి, అతని భార్య అడవాళ్లు అని చూడకుండా బూతులు తిడుతూ మరణా యధాలు తీసుకొని వచ్చి మాపై దౌర్జన్యం చేసినట్లు ఆయన తెలిపారు. నా తప్పు ఎదైన ఉందని నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధం అని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఆదినారాయణ రెడ్డి కట్టేలతో మాపై దాడులకు దిగినా కూడా పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదో అర్థం కావడం లేదన్నారు. నేను చట్ట పరంగా పోతానని చివరకు న్యాయం గెలుస్తుందని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఆదినారాయణ రెడ్డికి పట్టణంలో పలు ప్రాంతాల్లో విలాసవం తమైన ఇళ్లు, ఆస్తులు ఉన్నాయని, ఆయన అక్రమ ఆస్తులపై సిఐడికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఇప్పటి వరకు నాపై 3 కేసులు పోలీసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నా మేనల్లుడు మీడియాతో మాట్లాడితే అతనిపై కూడా పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నా భూమికి సంబంధించిన కోర్టు ఆర్డర్ కాఫీని పోలీసులకు చూపించినా కూడా అది దొంగ ఆర్డర్ కాఫీ అని చెబుతున్నారని, ఈ విధంగా మాట్లాడితే కోర్టులను కూడా కించపరిచే విధంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం విజయమ్మ మాట్లాడుతూ అనవసరంగా మాపై కేసులు నమోదు చేశారని తెలిపారు. దౌర్జన్యం చేసిన వారిని వదిలేసి పోలీసులు మాపై కేసులు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. నా భర్త దశరధరామిరెడ్డి ఆర్జీ ఇవ్వడానికి పోలీసు స్టేషన్ కు వెళ్లితే కేసులు నమోదు చేశారన్నారు. అంతేకాకుండా రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని పోలీసులు బెదిరించారని ఆమె పేర్కొన్నారు. ఆదినారాయణరెడ్డి, అతని భార్య సుజన, అభినయ్ రెడ్డి, ఉదయ్ లపై కేసులు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అంతే కాకుండా జిల్లా ఎస్పీ స్పందించి మాకు నా న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# నకిలీ ఐటీ క్లయింలతో అనేక ఇబ్బందులు ఎదురువుతాయి

– ఆదాయపు పన్నుశాఖ అధికారి మహామ్మద్ ఫారూఖ్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : నకిలీ క్లయింలు సృష్టించి ఆదాయపు పన్ను రిఫండ్ పొందితే ఇబ్బందులు తప్పవని మదనపల్లె ఆదాయపు పన్ను శాఖ అధికారి మహామ్మద్ ఫారూఖ్ తెలిపారు.గురువారం పట్టణంలోని జ్ఞానాంబిక డిగ్రీ కాలేజీ నందు ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహమ్మద్ ఫారూఖ్ మాట్లాడుతూ నిర్ణీత సమయ ములో అడ్వాన్స్ టాక్స్ చెల్లించడం వలన సెక్షన్ 234బి,234సి ప్రకారం వడ్డీ ఉండదని తెలిపారు.అలాగే ఏఐఎస్ పోర్టల్ వినియోగం గురించి తెలిపారు. అదేవిధంగా ఆదాయము కలిగి ఉండి కూడా ఇన్కమ్ టాక్స్ రిటర్న్ దాఖలు చేయకపోవడంవల్లకలిగే నష్టాల గురించి వివరించారు.అనంతరం జ్ఞానాంబిక డిగ్రీకాలేజీకరస్పాండంట్‌గురుప్రసాద్ మాట్లాడుతూ ఔట్రీచ్ విచ్చేసి ఆదాయపు పన్నుశాఖఅధికారిమహామ్మద్‌ఫారూఖ్‌అమూల్యమైనసలహాలను అందించార న్నారు.ఆదాయపుపన్ను చెల్లింపులు,ఇతర ఏవైనా సమస్యలు ఉంటే ఆదాయపు పన్నుశాఖద్వారానివృత్తిచేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ సూర్య బాబు నాయక్,సిబ్బంది,టాక్స్ బార్ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్,చైతన్య,సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ మరియు ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు అవగాహన కార్యక్రమం



**కేవి పల్లి మేజర్‌న్యూస్** : శ్రీజ మహిళ మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ తిరుపతి వారు, జైకా సంస్థ సపోర్ట్‌తో గ్యారంపల్లి పాల శీతలీకరణ కేంద్రం పరిధిలో గల మినిమరెడ్డిగారిపల్లి నందు పాడి రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి పిఐబి ఎక్జిక్యూటివ్ కేశవ మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద మహిళా పాల ఉత్పత్తి దారుల సంస్థ అని,ఇందులో పాల ఉత్పత్తి దారులే యజమా నులు, సంస్థకి వచ్చే లాభాలను తిరిగి బోనస్ డివిడెండ్ రూపంలో శ్రీజ పాల ఉత్పత్తిదారులకే చేరుతాయి తెలియచేశారు.తరువాత పీలేరు ఏరియా ఆఫీసర్ శివకుమార్ మాట్లాడుతూ దళరీ వ్యవస్థలేకుండాసభ్యుల ఖాతాల్లో ప్రతి 15రోజులకి ఒకసారి పాల బిల్లులు జమ చేయబడతాయి, మహిళా సాధికారిత కొరకు, కల్తీలేని నాణ్యమైన పాలు వినియోగ దారులకి అందించటం కొరకు శ్రీజ సంస్థ పని చేస్తుంది అని తెలియజేసారు. అలాగే గత సంవత్సరం శ్రీజ కంపనీకి పాలు సరఫరా చేసిన అర్హులైన మహిళా సభ్యులకు 13 కోట్లు బోనస్ జమ చెయ్యడం జరిగింది. బోనస్‌తో పాటు పశుసంరక్షణ కిట్ కూడా శ్రీజ కంపెనీ నుండి అందుతుంది అని తెలియజేశారు.ఈ ప్రోగ్రామ్ అనంతరం సభ్యులకి క్యారీ బ్యాగ్, కీ చైన్, పశువులకి మినరల్ మిక్చర్ ఉచితంగా ఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమంలో మినిమరెడ్డి గారిపల్లి పాడి రైతులు, శ్రీజ సంస్థ పీలేరు ఏరియా ఆఫీసర్ శివకుమార్ , పిఐబి ఎగ్జిక్యూటివ్ కేశవ, గ్యారంపల్లిసూపర్వైజర్ రియాజ్ ఖాన్ పాల్గొన్నారు.

# కాలేజీ క్రీడా స్థలం ఆక్రమణ అరికట్టండి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌కు చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకోవడంపై స్థానిక టిడిపి నేతలు తాసిల్దార్ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. గురువారం టిడిపి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లెలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు టిఎన్ కుటుంబీకులు స్థల విరాళంతో సహకరించారని అలాంటి స్థలాన్నికొందరు ఆక్రమించినట్లు చెప్పారు. కాలేజీ విద్యార్థులు క్రీడా మైదానం లేక క్రీడలు కొనసాగింపుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ఆక్రమించిన కాలేజీ క్రీడా స్థలాన్ని సర్వే నిర్వహించి గ్రౌండ్ ను దురాక్రమణ నుండి కాపాడాలని తాసిల్దార్ ను కోరినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్, వికలాంగ అధ్యక్షుడు రామాంజులు, టైలర్ శ్రీనివాసులు,దళిత నాయకులు రెడ్డప్ప, ఐసుల కృష్ణ, అమర్నాథ్ పాల్గొన్నారు.




# జోరుగా ఇంటింటికి కూటమి ప్రచారం



– సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి – ముద్దు కృష్ణారెడ్డిని గెలిపించండి

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి ముద్దుకృష్ణా రెడ్డిని గెలిపించాలని సీతాపురం, రాచపల్లి గ్రామాలలో టీడీపీ కోఆర్డినేటర్ వాహిద్ హుస్సేన్, టిడిపి కోఆర్డినేటర్ ముస్తాబ్ అహ్మద్ , ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగిందని అన్నారు మన రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఈ సంవత్సర కాలంలోని అభివృద్ధిని గుర్తించి సంక్షేమ ఫలాలను అందుకున్న ప్రతి కుటుంబం కచ్చితంగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీకి, కూటమి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరడం జరిగింది సిద్ధవటం మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్‌దశరద రామానాయుడు మాట్లాడుతూ ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి గెలుపు తథ్యంమని వారన్నారు గ్రామాల్లో తిరుగుతున్న సమయంలో మహిళలు కూటమి నాయకులకు హారతులు పట్టి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్‌కార్యనిర్వాహణకార్యదర్శి,కాడేశ్రీనివాసులు నాయుడు, ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి నల్లలగొండ సుబ్బారెడ్డి,





స్టేట్ మైనార్టీ సెక్రెటరీ ఖాదర్ బాషా, నియోజవర్గ మైనార్టీ నాయకులు, డాక్టర్ వీరభద్రుడు, రాష్ట్ర నాయకులు, ఎంవి రమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జవహర్ భాష, మాజీ ఎంపీపీ, నరసింహారెడ్డి, సర్పంచ్ ప్రతినిధి, ప్రతాప్ నాయుడు , మాజీ మండల కన్వీనర్, మామిడి సుబ్బారెడ్డి, పాలకొండ యాదవ్, మాధవరం యూత్, హరిప్రసాద్, కాడేరెడ్డయ్యనాయుడు, వెంకట్రామయ్య నాయుడు, జ్యోతి



వెంకటసుబ్బయ్య,కుడములూరిరమణ,చెన్నయ్య, జగన్మో హన్ రాజు, సురేష్ రాజు, శ్రీనివాసరాజు, శంకర్ రాజు, రాజశేఖర్‌యాదవ్, మల్లికార్జున యాదవ్, రాజా సాహెబ్, స్థానికులు,కూటమినాయకులు,భారీ ఎత్తున, పాల్గొన్నారు,



# అగ్రస్థానమే లక్ష్యంగా ఇన్స్ ఫైర్ నామినేషన్‌లు సమర్పించండి

### 3000 మంది విద్యార్థులతో నామినేషన్లు సమర్పించాలి - జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇన్స్ ఫైర్ మనాక్ అవార్డుల కొరకు అధిక సంఖ్యలో నామినేషన్లు సమర్పించి అన్నమయ్య జిల్లాను అగ్రస్థానంకుతీసుకురావాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం సైన్స్ ఉపాధ్యాయులకు సూచించారు. రాయచోటి పట్టణంలోని డైట్ హాల్ నందు గురువారం జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజనల్ స్థాయి ఇన్స్ ఫైర్ మనాక్ శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి ఎక్కువ మందితో నామినేషన్లు సమర్పించాలన్నారు. స్థానిక సమస్యలకు పరిష్కారం చూపేటట్లు ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. అన్నమయ్య జిల్లాలో 3000 ప్రాజెక్టులు లక్ష్యాన్ని చేరుకొనుటకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు చొరవ చూపాలన్నారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మండలి విభాగం మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్స్ ఫైర్ మనాక్ అవార్డుల కొరకు 6-12 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనేటట్లు చూడాలన్నారు. ఒక్కొక్క పాఠశాల నుండి గరిష్టంగా 7 నామినేషన్లు సమర్పించవచ్చునని తెలిపారు. విద్యార్థులు సమర్పించిన నామినేషన్లను జాతీయస్థాయిలో పరిశీలించి అత్యుత్తమ అన్వేషణాత్మక ఆలోచనలను ఇన్స్ ఫైర్ అవార్డుకు ఎంపిక చేస్తారన్నారు. అవార్డుకు ఎంపికైన ఒక్కొక్క విద్యార్థికి పదివేల రూపాయలు నగదును అందిస్తారన్నారు. వీరికి జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలలో పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రాజెక్టుకు మేధోసంపత్తి హక్కులు ఇస్తారన్నారు. కాబట్టి ప్రతి పాఠశాల నుండి విద్యార్థులను ప్రోత్సహించి ఇన్స్పైర్ అవార్డుల కొరకు సెప్టెంబర్ 15 లోపు నామినేషన్ సమర్పించాలన్నారు. రాయచోటి డివిజన్ పరిధిలోని 11 మండలాల నుండి సైన్స్ ఉపాధ్యాయులు ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యారని తెలిపారు. ఈకార్యక్రమంలో డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి, రాజంపేట మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు, సెక్టోరియల్ అధికారి జనార్దన్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి,రిసోర్స్‌సభ్యులు సెట్టెం ఆంజనేయులు, శివలక్ష్మి, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చెక్ బౌన్స్ కేసులో నిందితుడు అరెస్ట్

**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం పోలీసులు మధ్యాహ్నం చెక్ బౌన్స్ కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దమండ్యం ఎస్సై కథనం మేరకు.. మదనపల్లె ఏడిజే కోర్టులో నడుస్తున్న చెక్ బౌన్స్ కేసులో నిందితుడుగా ఉన్న, చౌడేపల్లి అసిస్టెంట్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో పనిచేసే షఫీక్ అహ్మద్‌ను గురువారం పెద్ద మండ్యం పోలీసులు పట్టుకున్నారు. వెంటనే అతన్ని 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ అనంతరం స్థానిక కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారు.

# 10న బిజెపి అధ్యక్షులు అన్నమయ్య జిల్లాకు రాక

### ఒంటిమిట్టలో జడ్పిటిసి కూటమి అభ్యర్థి విజయం తథ్యం



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు విక్షిత్ భారత్ లక్ష్యం కోసం సారదులుగా కార్యకర్తలను తీర్చిదిద్దేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యం పేరుతో జిల్లాల పర్యటన చేస్తున్నారు దానిలో భాగంగా ఈ నెల 10వ తారీఖున అన్నమయ్య జిల్లా రాయచోటికి వస్తున్నారు. కావున కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది. ఒక సాధారణ కార్యకర్త రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికవ్వడం కార్యకర్తల్లో నూతన ఉద్దేశం నింపుతూ రాష్ట్ర పర్యటన చేస్తున్నటువంటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అన్నమయ్య జిల్లాలో కూడా బ్రహ్మరథం పట్టాలని వారి కోరారు. అలాగే మన జిల్లాలో ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికకు కూటమి అభ్యర్థి కృష్ణారెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు ఒంటిమిట్టకు జాతీయస్థాయిలో ఒక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత గత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని ముఖ్యంగా అప్పటి దేవదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు ఇది రాష్ట్ర హోదా కల్పించడం జరిగిందని అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిని టీటీడీలో విలీనం చేసి పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తూ జాతీయస్థాయిలో ఒంటిమిట్టకు ఒక గుర్తింపుతీసుకువచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని కావున ఒంటిమిట్ట ప్రజలందరూ కూడా కూటమి అభ్యర్థిని గెలిపించాలని వారి సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి రైల్వే కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను అడ్డుపెట్టుకొని చిచ్చు పెట్టాలని చూస్తే ఊరుకోం

### టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కన్నె మడుగు ఆవు దేవత ఆలయ వీరభద్ర స్వామి అందరివాడు. ఆలయ విగ్రహ ప్రతిష్టలో ప్రోటోకాల్ పాటించకపోగా ఓ వర్గం బుకాయింపులకు దిగడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగులచంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి కోట బి.ఎం.ఆర్,మాజీ జెడ్పిటిసి రామచంద్ర, రమణారెడ్డి,లు ఎద్దేవా చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో టిడిపి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఆలయానికి ఎండోమెంట్ నిధులు రూ 1.07 కోట్లు మంజూరు కాగా కన్నెమడుగు దాయాదులు కాంట్రిబ్యూషన్ తో ఆలయ నిర్మాణం జరిగితే విగ్రహ ప్రతిష్టలో ప్రోటోకాల్ పాటించక పోవడంపై మా నాయకుడు జయచంద్రారెడ్డి నిలదీస్తే వైకాపా నాయకులకు ఉలుకెందుకని ప్రశ్నించారు. రూ 86 లక్షలు ప్రభుత్వం నిధులు మా కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తే ప్రోటోకాల్ ప్రకారం దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రి, తంబళ్లపల్లి ఇన్చార్జిను పిలవకపోవడం కనీసం ఎండోమెంట్ అధికారుల అనుమతి లేకుండా వైకాపా చేసిన ప్రోటోకాల్ ఉల్లంఘన పై చర్యలు తప్పవని హెచ్చరించారు. కన్నె మడుగు దాయాదులు పవిత్రంగా చేసుకునే ఈ కార్యక్రమాన్ని వైకాపా నాయకులు రాజకీయరంగు పులిమి ప్రశాంతంగా ఉన్న తంబళ్లపల్లెలో చిచ్చు రేపడం పెద్దిరెడ్డి కుటుంబానికి దక్కినట్లు విమర్శించారు. వైకాపా నాయకులు ప్రోటోకాల్ ఉల్లంఘించినందుకు పవిత్రమైన వీరభద్ర స్వామి ఆలయ దాయాదులందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో ఎక్కడ ప్రోటోకాల్ పాటించారా మా ఏడాది కూటమి పాలనలో విశేష అభివృద్ధి సాధించామని జిజెఎస్ అభివృద్ధి పనులు, ప్రోటోకాల్ పాటించడంలో గోపి దిన్ని దళితవాడ శిలాఫలకమే మీకు ప్రత్యక్ష సాక్ష్యం అని విమర్శించారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు రాజకీయాల పేరుతో దేవుళ్ళు, ప్రజలను అడ్డుపెట్టుకొని చిచ్చు పెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అదేవిధంగా మచ్చలేని మా నాయకుడు జయచంద్రారెడ్డి పై అసభ్యకర పోస్టింగులు పెడితే సహించేది లేదని పోస్టింగులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీష్, జయరాం రెడ్డి, శేఖర్ రెడ్డి,భాస్కర్, పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి అత్యంత కీలకం



**కలికిరి మేజర్‌న్యూస్:** వివిధ కారణాల అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అత్యంత ఉపయోగకరమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు నియోజకవర్గంలో అనేక కారణాల వల్ల అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందిన పేదలకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రకాల అనారోగ్యంతో బాధపడుతూ అప్పులు చేసి చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగకరమని అన్నారు. పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 18 మంది లబ్ధిదారుల కుటుంబాలకు 25లక్షల 99వేల 98 రూపాయల చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహాయం అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నిజాముద్దీన్, సహకార బ్యాంక్ చైర్మన్ చంద్రకుమార్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకుని కుమారుడితో బైకులో ఇంటికి వస్తుండగా, చీర కొంగు బైకు వెనక చక్రానికి చుట్టుకుని పడి మహిళ పరిస్థితి విషమించింది.గురువారం మధ్యాహ్నం జరిగిన ఘటనపై బాధితుల కథనం.. ములకలచెరువుకు చెందిన పెయింటర్ వెంకటరమణ భార్య శాంతమ్మ(45) ఆరోగ్యం బాగా లేకపోవడంతో తన కుమారుని వెంట మదనపల్లికి వచ్చి ఆసుపత్రిలో చికిత్సలు పొంది తిరిగి బైకులోఇంటికిబయలుదేరింది.స్కూటర్ మార్గమధ్యంలోని వేపూరుకోట వద్దకు రాగానే,చీరకొంగుబైక్‌వెనుకచక్రంలో చుట్టుకుని పడి తీవ్రంగా గాయపడింది. భారిద్రాలని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించే పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు.

# పౌరసరఫరాలశాఖ మంత్రిని కలిసిన సాయినాథ్

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పోతుల సాయినాథ్ అమరావతి సచివాలయంలో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి , జనసేనా పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెళ్ల మనోహర్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళ కార్పొరేషన్ చైర్మన్, పిఏసి సభ్యులు పసుపులేటి హరిప్రసాద్‌తో కలసి మర్యాద పూర్వకంగా కలసి రాబోవునామినేటెడ్‌పదవులపైచర్చించి,నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చించినతంబళ్లపల్లెనియోజకవర్గ ఇంచార్జ్ పోతుల సాయినాథ్, పుంగనూరు నియోజకవర్గఇన్చార్జ్ చిన్నా రాయల్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు , పీలేరు నియోజకవర్గ ఇంచార్జ బెజవాడ దినేష్ , తిరుపతి సిటీ ఉపాధ్యక్షులు పార్థు , వెంకట్, భారత్ తదితరులు పాల్గొన్నారు.



